# జనం నెత్తిన 'గ్యాస్' బండ.!

-మళ్లీ పెరిగిన సిలిండర్ ధరలు
-వంటగ్యాస్‌పై రూ.50 పెంపు
-గగ్గోలు పెడుతున్న వినియోగదారులు



రుల్లో రోజుకు ఒక సిలిండర్ ఉప యోగించే వారిలో తోడ౦వ్ర

దారు లు దాదాపు 30వేల నుండి 40వేల వర కు ఉంటార

బడ్డ్లవారు

హైదరాబాద్, ఏప్రిల్ 7,ప్రభాతవార్త: ఒక్కపక్క పెట్రోల్ డీజీల్ రోజువారి ధరల విధానంతో వాహనదారులపై ధరలమోత మోగిస్తున్న ఆయిల్ కంపెనీలు మరోపక్క గ్యాస్ బండనూ వదలకుండా ధరలు పెంచేస్తున్నాయి.సబ్సిడి గ్యాస్‌తోపాటు కమర్షియల్ బండ విషయంలో ఇష్టారాజ్యంగా ధరలను పెంచేస్తున్నారు. అయిల్ కంపెనీలు పక్కా ప్లాన్‌తో ధరలు పెంచుతూ వినియోగదారుల నెత్తిన భారాన్నిమోపుతున్నారు. గత వారంలో రూ.855 ఉన్న సబ్సిడీ గ్యాస్ ధర నేటి నుంచి 905కు పెరిగింది.అంటే గ్యాస్ వినియోగదారులపై అధికంగారూ.రూ.50భారం పడుతుంది.గ్రేటర్‌పరిధిలో గ్రేటర్‌లో హైదరాబాద్ పరిధిలో డొమెస్టిక్ వినియోగదారులు 40నుంచి 50లక్షల మంది ఉండగా..కమర్షియల్ వినియోగని, 6లక్షల కమర్షియల్ బండలు వినియోగి స్తున్నట్లు డీలర్లు చెబుతున్నారు. ప్రస్తుతం ఒక్కో కమర్షియల్ గ్యాస్ రేటు 1985.50గా ఉంది. ఓపక్క సాధారణ ప్రజలు ధరల భారంతో ఇబ్బంది పడుతుంటే..మరోపక్క కమర్షియల్ బండ వినియోగించే వ్యాపారులు కూడా సామాన్యులనే టార్గెట్ చేస్తున్నారు. ముఖ్యంగా కమర్షియల్ బండ ఉపయోగించే వారిలో పెద్దపెద్ద హోటళ్లు,రెస్టారెంట్లు మొదలుకొని చిన్నచిన్న టిఫిన్‌సెంటర్లు,తోపుడు బండ్లపై వ్యాపారం చేసకునే వారు ఉంటారు. వీరిలో ఇప్పటికే పెద్దహోటళ్లు మెస్,ఫాస్ట్ పుడ్ సెంటర్లు వంటి వారుకూడా ధరలు పెంచేస్తున్నారు. తాజాగా చిన్నచిన్న హోటళ్లు,స్నాక్స్ అమ్మేవారు టిఫిన్‌సెంటర్లు నిర్వహించుకునే వారు సైతం ధరలు పెంచేస్తున్నారు. కమర్షియల్ వినియోగదారుల్లో రోజుకు ఒక సిలిండర్ ఉపయోగించే వారిలో ఉండగా..పుడ్‌ట్రక్ చిన్నచిన్న టిఫిన్ సెంటర్లు ఫాస్ట్‌పుడ్ నిర్వహించుకునే వారు రోజు కు రెండు బండలు వినియోగిస్తున్నట్లు సమాచా రం. అలాగే పెద్దపెద్ద బార్లు నిర్వహించే వారిలో రోజుకు రెండు మూడు బండలు వినియోగిస్తు న్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. వ్యాపా రులు తమపై పడే భారాన్ని నేరుగా రకరకాల పద్ధతుల్లో వినియోగదారులపై మోపుతున్నారు. జంటనగరాల్లో సాధారణ హోటళ్లు ,చిన్నచిన్న టిఫిన్ సెంటర్లు 15నుండి 20వేల వరకు ఉన్నాయి. పెద్దహోటళ్లు,రెస్టారెంట్లు బార్‌లు కలిపి 10 వేల వరకు ఉన్నాయి. ఓవైపు వంట గ్యాస్ భారాన్ని మోస్తున్న వినియోగదారులు నెత్తిన పడుతుండగా..మరోపక్క వ్యాపారులుసైతం సామాన్యుడిపైనే భారం వేస్తున్నారు.



# హైదరాబాద్ వార్త

## మంత్రి సమక్షంలో కొత్తపేటలో బాహాబాహీ

-కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ తోపులాట
-అధికారిక కార్యక్రమం మధ్యనుంచి వెళ్లిపోయిన ఎమ్మెల్యే
-కార్యక్రమాలు కొనసాగించిన మంత్రి, ఎంపి, కార్పొరేటర్లు



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ ఈటల రాజేందర్

ఎల్.బి.నగర్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త: అభివృద్ధి కార్యక్రమంలో మూడు పార్టీల నాయకులు ఒకరిపై ఒకరు బాహాబాహికి దిగారు. తమ నాయకులకు తమ పార్టీకి జేజేలు కొడుతూ నినాదాలు చేయడంతో వివాదం ప్రారంభమైంది. అభివృద్ధిని పక్కనపెట్టి తమ ప్రాబల్యాన్ని చూపించుకోవడానికి పార్టీ నాయకులు తాపత్రయపడ్డారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఎల్బీనగర్ నియోజకవర్గంలో సుమారు రూ.118 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టేందుకు సోమవారం నియోజకవర్గ పరిధిలోని డివిజన్లో పర్యటించారు. కాగా అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన మంత్రి శ్రీధర్ బాబు, బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్, బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, బిజెపి పార్టీకి చెందిన కార్పొరేటర్లు ఉండడంతో నియోజకవర్గం పరిధిలో అభివృద్ధి కార్యక్రమాల్లో వివాదానికి దారితీసింది. మూడు పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు కార్యక్రమాలకు హాజరు కావడంతో వారి వెంట ఆయా పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కూడా పెద్దఎత్తున తరలి రావడం వివాదానికి కారణమయ్యింది. ప్రజా ప్రతినిధుల వెంట వచ్చిన కార్యకర్తలు వారి అనుచరులు తమ నాయకులకు, తమ పార్టీకి జేజేలు కొట్టడం వివాదానికి దారితీసింది. కొత్తపేటలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్ వద్ద రోడ్డు నిర్మాణానికి సంబంధించి అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రారంభించడానికి వచ్చిన మూడు పార్టీల నాయకుల మధ్య వివాదం మొదలైంది. నాయకులకు జేజేలు కొట్టడంతో ఒకరిని ఒకరు తోసుకోవడం వివాదానికి కారణమైంది. అధికారం కాంగ్రెస్ పార్టీకి చెందిన టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్, ఎంపీ ఈటెల రాజేందర్, కార్పొరేటర్లు, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆయన అనుచరులు పెద్దఎత్తున కార్యక్రమానికి హాజరు కావడంతో ఒకరిపై ఒకరు వ్యతిరేకంగా నినాదాలు కూడా చేశారు. కాంగ్రెస్, బిజెపి పార్టీకి చెందిన వర్గాలు వందలాదిగా తరలిరావడం, బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు ఎక్కువగా రాలేదు. వివాదం ఇరువర్గాల మధ్య ఉండడం, ఒకరిపై ఒకరు వ్యతిరేకంగా నినాదాలు చేసుకోవడంతో పరిస్థితి వివాదాస్పదంగా మారింది. దీంతో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆయన అనుచరులు మధ్యలోనే అక్కడి నుంచి వెళ్లిపోయారు. తర్వాత మిగతా డివిజన్లో పరిధిలోని పలు కాలనీలలో యధావిదిగా కాంగ్రెస్ మంత్రి, బిజెపి ఎంపీ, కార్పొరేటర్లు అభివృద్ధికి సంబంధించి శంకుస్థాపనలు ప్రారంభోత్స వాలను యధావిధిగా కొనసాగించారు.

**అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు...**

ఎల్బీనగర్ నియోజకవర్గంలో రూ.118.42 కోట్ల వ్యయంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు జిల్లా ఇన్చార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా, మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జీ మధుయాష్కి గౌడ్, కార్పొరేటర్లతో కలిసి సోమవారం రూ. 118.42 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్స వాలు, శంకుస్థాపనలు చేశారు. కొత్తపేట పరిసర సప్తగిరి కాలనీ వార్డ్ నెంబర్ 21, 22, 23లలో 16 పనులకు గాను రూ.16.41 కోట్ల నిధులు, మనసురాబాద్ డివిజన్ లో 29 ప్రారంభోత్స వాలు, రూ.34 కోట్లు, 13 శంకుస్థాపనలకు గాను 18.16 కోట్ల నిధులతో పనులకు శ్రీకారం చుట్టారు. ఎల్బీనగర్ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ అవసరమైన నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. అభివృద్ధి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తున్న అన్నారు.

# బరిలో ఎంఐఎం -బిజెపి

-హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక
-స్క్రూటినీలో ఇద్దరు ఇండిపెండెంట్ అభ్యర్థులు అవుట్
-బరిలోఎంఐఎం అభ్యర్థి మీర్జా రియాజ్ ఉల్ హాసన్ ఎఫెండి
-బిజెపి అభ్యర్థి ఎన్.గౌతమ్‌రావు
- 23న పోలింగ్ ..25న కౌంటింగ్



అభ్యర్థులు సమక్షంలో నామినేషన్ పత్రాల స్క్రీటినీ నిర్వహిస్తున్న ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి

హైదరాబాద్, ఏప్రిల్ 7,ప్రభాతవార్త: హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియ ఇప్పటికే పూర్తిగా తాజాగా సోమవారం ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి అభ్యర్థుల సమక్షంలో స్క్రూటినీ నిర్వహించారు. ఈసందర్భంగా నామినేషన్ పత్రాలల్లో లోపాలు ఉన్న ఇద్దరు ఇండిపెండెంట్ అభ్యర్థుల నామినేషన్‌ను తిరస్కరించారు. దీంతో పోటీలో ఎంఐఎం-బిజెపిలు నిలిచాయి. ఎంఐఎం పార్టీ అభ్యర్థిగా మీర్జా రియాజ్ ఉల్ హాసన్, బిజెపి నుంచి ఎన్.గౌతంరావులు పోటీపడనున్నారు. కాగా ఇప్పటి వరకు ఎమ్మెల్సీగా కొనసాగిన ఎం ఎస్ ప్రభాకర్ రావు పదవీకాలం మే 1తో ముగియనుంది. దీంతో ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ఇచ్చింది. మార్చి 27న నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కాగా ..ఏప్రిల్ 4తో స్వీకరణ గడువు ముగిసింది. ఏప్రిల్ 23న పోలింగ్ జరగనుంది. 25వ తేదీన కౌంటింగ్ చేపట్టి రిజల్ట్స్ ప్రకటిస్తారు.. మొత్తం 110 మంది ఎన్నుకునే ఎమ్మెల్సీకి అత్యధికంగా ఎంఐఎంకు 49 మంది ఓటర్లు ఉన్నారు. తర్వాత స్థానంలో బిఆర్ఎస్ కు 25 మంది.. బిజెపికి 22 మంది.. కాంగ్రెస్ కు 14 మంది సభ్యులు ఉన్నారు. ఏప్రిల్ 23 న జరిగే పోలింగ్ లో 56 మంది సభ్యుల ఓట్లు దక్కించుకున్న వారే ఎమ్మెల్సీగా ఎన్నిక అవుతారు. గతంలో ఎంఐఎం మద్దతుతో బిఆర్ఎస్ ఈ స్థానాన్ని ఏకగ్రీవంగా దక్కించుకుకోగా.. ఈసారి ఎవరు గెలుచుకుంటారనేది ఆసక్తిగా మారుతోంది.అయితే గెలుపుకు కావాల్సిన బలమే లేకుండా బీజేపీ ఈ పోరులో ఏ విధంగా నెట్టుకొస్తుందో చూడాల్సి ఉంది. అటు బిఆర్ఎస్ పార్టీ మాత్రం 25 మంది ఓటర్లు ఉన్నా పోటీకి మాత్రం దిగలేదు. దీంతో పోటీలో లేని బిఆర్ఎస్ పార్టీ బీజేపీ కి మద్దతు ఇచ్చిన కూడా బీజేపీ గెలుపుకు ఇంకా 9 ఓట్లు కావాల్సి ఉంటుంది. అయినా కూడా బీజేపీ పోటీలో దిగింది అంటే కేవలం ఎంఐఎం పార్టీకి ఏకగ్రీవంగా కాకుండా ఉండేందుకేనని పలువురు పొలిటికల్ విశ్లేషకుల తెలుపుతున్నారు. ఇటీవల జరిగిన జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో ఎంఐఎం8 కాంగ్రెస్ 7 స్థానాలను పంచుకున్నాయి.

దాంతో స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం అయింది. ఇప్పుడు కూడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, ఎంఐఎం ఏకమై ఎంఐఎం అభ్యర్థిని గెలిపించుకునేలా ప్లాన్ సిద్ధం చేసింది.

# ప్రజావాణి సమస్యలను త్వరగా పరిష్కరించాలి

-అధికారులకు జిహెచ్‌ఎంసి కమిషనర్ ఇలంబర్తి ఆదేశం



ప్రజావాణిలో వినతులు స్వీకరిస్తున్న కమిషనర్ ఇలంబర్తి

హైదరాబాద్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త: ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన విన్నపాల సత్వర పరిష్కారానికి చొరవ చూపాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి అధికారులకు సూచించారు. సోమవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో నగరం నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి విన్నపాలు స్వీకరించి పరిష్కారం కోసం సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... నగర ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలన్నారు. సమస్య పరిష్కారం కానట్లయితే అందుకు గల కారణాలను స్పష్టంగా వారికి తెలపాలని సూచించారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 41 విన్నపాలు రాగా, అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి 19, ట్యాక్స్ సెక్షన్ 5, ఇంజనీరింగ్ విభాగం, అడ్మినిస్ట్రేషన్, ఎస్టేట్స్, విజిలెన్స్, వెటర్నరీ, ఫైనాన్స్, హౌసింగ్ విభాగాలకు ఒకటి చొప్పున, ల్యాండ్ అక్విజిషన్,స్పోర్ట్స్ విభాగాలకు మూడు చొప్పున ఫిర్యాదులు అందగా, ఫోన్ ఇన్ ద్వారా 4 ఫిర్యాదులు అందాయి. జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 79 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 38, సికింద్రాబాద్ జోన్ లో 13, శేరిలింగంపల్లి జోన్ లో 13, ఎల్బీనగర్ జోన్ లో 10, ఖైరతాబాద్ జోన్ లో ఒకటి,చార్మినార్ జోన్ లో 4, అర్జీలు అందాయి.ఈ కార్యక్రమంలో ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు శివకుమార్ నాయుడు, వేణుగోపాల్, రఘు ప్రసాద్, చంద్రకాంత్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, గీతా రాధిక, అడిషనల్ సిసిపి ప్రదీప్, వాటర్ వర్క్స్ జిఎం సాయి రమణ, డిప్యూటీ సిఈలు పనస రెడ్డి సునంద చీఫ్ వెటర్నరీ అధికారి డాక్టర్ అబ్దుల్ వకీల్, వాల్యుయేషన్ అధికారి మహేష్ కులకర్ణి, యుబిడీ డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు

## యూనివర్సిటి తప్పిదం...అభ్యర్థులకు శాపంకారాదు



కమిషన్ కార్యాలయం ఎదుట మీడియాతో మాట్లాడుతున్న యుగంధర్‌గౌడ్

సైఫాబాద్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త: యూనివర్సిటీల తప్పిదం విద్యార్థులకు శాపం కారాదని, అభ్యర్థులకు జరిగిన అన్యాయాన్ని వెంటనే సరిదిద్దాలని బిసి పొలిటికల్ జెఎసి రాష్ట్ర ఛైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం కమిషన్ కార్యాలయంలో ఛైర్మన్‌కు కలిసి ఆయన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ పోస్టులకు కమిషన్ 2022, డిసెంబరు 23న నోటిఫికేషన్ విడుదల చేసిందని, నోటిఫికేషన్ నాటికి బిఇడి పాస్ కావాలని నిబంధనను విధించిదని చెప్పారు. నోటిఫికేషన్ కంటే రెండు రోజుల ముందు 11 మంది అభ్యర్థులు బిఈడి పాస్ అయ్యారని, కాని ఉస్మానియా విశ్వవిద్యాలయం అధికారులు మాత్రం డిసెంబరు 30వ తేదీన పాస్ అయినట్లు కమిషన్‌కు తప్పుడు నివేదికను ఇచ్చారని ఆయన ఆరోపించారు. దీంతో 1:1 ఫైనల్ లిస్టులో టాప్ ర్యాంకులు సాధించిన 11 మంది అభ్యర్థులకు పేర్లు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అభ్యర్థులు మెరిట్ సాధించినప్పటికి యూనివర్సిటి అధికారుల తప్పిదం వల్ల 11 మంది అభ్యర్థులు ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉందని విచారం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ఇలాంటి తప్పిదాలు జరగడం వల్ల నిరుద్యోగులకు నమ్మకం కోల్పోయేలా చేశారని, కాని ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సిఎం రేవంత్‌రెడ్డి వరుసగా నోటిఫికేషన్‌లు విడుదల చేసి వేలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తున్నారని ఆయన చెప్పారు. కమిషన్ ఛైర్మన్ తక్షణమే జోక్యం చేసుకుని ఫలితాలపై పున:సమీక్ష జరిపి మెరిట్ సాధించిన అభ్యర్థులకు అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో జెఎసి నాయకులు రాఘవేందర్, చంద్రయ్య, కరుణాకర్, వెంకటేష్ పాల్గొన్నారు.

## గుడిమల్కాపూర్‌లో లిఫ్ట్ ప్రమాదం

-ముగ్గురికి గాయాలు -ఒకరి పరిస్థితి విషమం

మెహిదీపట్నం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త : నగరంలో లిఫ్ట్ ప్రమాదాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. గత నెలలో జరిగిన లిఫ్ట్ ప్రమాదాల వల్ల దాదాపు ఐదుగురు మృతి చెందిన విషయం తెలిసిందే. ఇలా ఉండగా గుడిమల్కాపూర్ ప్రియా కాలనీలో మరో లిఫ్ట్ ప్రమాదం చోటు చేసుకుంది. ఒక్కసారి గా లిఫ్ట్ కుప్పకూలడంతో అందులోని ముగ్గురికి గాయాలు కాగా ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఆసిఫ్ నగర్ ఇన్ స్పెక్టర్ జి. వెంకటేశ్వర్లు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. లంగర్ హౌస్ కు చెందిన సయ్యద్ నసీరుద్దీన్ తన కుటుంబ సభ్యులైన సకినా బేగం, మైమున బేగంల తో కలసి ఆదివారం రాత్రి గుడిమల్కాపూర్ ప్రియా కాలనీలోని నాకో షామ్ రెసిడెన్సి లో నివాసముంటున్న తమ బంధువుల ఇంటికి వెల్లే క్రమంలో లిఫ్ట్ లోకి ఎక్కారు. లిఫ్ట్ లో వీరితో పాటు మరో ముగ్గురు ఉన్నారు. 5వ అంతస్తుకి వెల్లే క్రమంలో లిఫ్ట్ 4వ అంతస్తుకి వెల్లగానే ఒకసారి గా కుప్పకూలింది. దీంతో లిఫ్ట్ లోనే ముగ్గురికి గాయాలైనాయి. తీవ్రంగా గాయపడిన మైమున బేగం ను అత్తాపూర్ లోని జర్మన్ టైన్ ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. విషయం తెలుసుకున్న నాంపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ మాజీద్ హుస్సేన్ సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. లిఫ్ట్ భద్రత ప్రమాణాలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

### వడ్డీ వ్యాపారి హత్య కేసులో కొనసాగుతున్న దర్యాప్తు

ముషీరాబాద్, ఏప్రిల్, ప్రభాతవార్త: ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో కనిపించకుండా పోయి, గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఒక ఇంట్లోని సంపులో శవమై తేలిన సత్నాంసింగ్ హత్య కేసు దర్యాప్తు కొనసాగుతోంది. ఈనెల 4వ తేదీ అల్వాల్‌కు చెందిన సత్నాం సింగ్(58) ముషీరాబాద్ దేవి చౌక్ వద్ద ఉన్న సోదరుని ఇంటి నుండి కనిపించకుండా పోయిన నేపథ్యంలో, కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన ముషీరాబాద్ పోలీసులు 5వ తేదీ రాత్రి గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని నయన్ చంద్ర నాయక్ అనే వ్యక్తి ఇంటి నీటి సంపులో సత్నాం సింగ్ మృతదేహాన్ని గుర్తించిన విషయం తెలిసినదే. సీసీ ఫుటేజీల ఆధారంగా దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు వడ్డీ వ్యాపారి అయిన సత్నాం సింగ్‌ను నయన్‌చంద్ర నాయక్ హత్య చేసి ఉండవచ్చునని అనుమానిస్తున్న పోలీసులు అతని కోసం గాలిస్తున్నారు. నయన్ చంద్ర నాయక్ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశామని, త్వరలో ఆయనను పట్టుకుని పూర్తి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

### ఐదేళ్ల బాలుడిని కాటేసిన పాము

జీడిమెట్ల, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

జీడిమెట్లలోని సుభాష్ నగర్‌లో ఓ ఐదేళ్ల బాలుడిని పాము కాటేసింది. బాలుడు ఆడుకుంటుండగా నాలా నుంచి వచ్చిన పాము కాటేసింది. వెంటనే బాలుడు శివకుమార్‌ని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.

### హుమాయున్ నగర్‌లో స్టెరాయిడ్ ఇంజక్షన్లు క్యాప్సిల్స్ స్వాధీనం

మెహిదీపట్నం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :

హుమాయున్ నగర్ లో స్టెరాయిడ్ ఇంజక్షన్లు క్యాప్సిల్ను స్వాధీనం చేసుకున్న సంఘటన టాస్క్ ఫోర్స్, సౌత్ వెస్ట్ జోన్ బృందం, హైదరాబాద్ పోలీసులు, హుమాయున్ నగర్ పోలీసులు సంయుక్తంగా దాడులు చేసి స్వాధీనం చేసుకున్న ఘటన లో ముగ్గురునీ రిమాండ్ తరలించారు. టాస్క్ ఫోర్స్ డిప్యూటీ పోలీస్ కమిషనర్ శ్రీనివాసరావు వివరాలను ఒక ప్రకటనలో తెలిపారు... పాతబస్తీ యాకుత్ పురా ప్రాంతానికి చెందిన ప్రధాన సప్లయర్ మహమ్మద్ నజీర్ 47 సప్లిమెంటు స్టోర్ వ్యాపారం. గౌలిపుర ప్రాంతానికి చెందిన సంజీవ్ 28 హకీంపేట ప్రాంతానికి చెందిన ఇమ్రాన్ ఖాన్ 40 వీరు ఇరువురు సరఫరాదారులు. ముగ్గురు కలిసి స్టెరాయిడ్ ఇంజక్షన్ టాబ్లెట్లను చట్టవిరుద్ధంగా సేకరించి అవగాహన లేకుండా విక్రయిస్తున్నారు. పక్కా సమాచారం మేరకు ఈ ముగ్గురిని ఎన్ ఎం డి సి రోడ్ లోని సోమా టైలర్ సమీపంలో పోలీసులు అదుపులోకి తీసుకొని వారి వద్ద సుమారు 1,80,000 విలువగల స్టెరాయిడ్ ఇంజక్షన్స్, టాబ్లెట్లను స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించారు. అయితే డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండానే అధిక ధరలకు క్లైంట్లకు విక్రయించి చట్టవిరుద్ధంగా డబ్బులు సంపాదిస్తున్నారని పోలీసులు తెలిపారు.

### భూ సేకరణ అంశాలపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో అంతర్గత సమావేశం



కంటోనె ్మంట్ బోర్డు

కంటోన్మెంట్,ఏప్రిల్ 7 ప్రభాతవార్త: కంటోన్మెంట్ పరిధిలో చే పట్టనున్న 2 ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి, కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న కంటోన్మెంట్ బోర్డు ను విలీనం చేసే అంశాల పై సోమవారం కంటో న్మెంట్ బోర్డు కార్యాల యంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులతో అంతర్గత ససమావేశం నిర్వహించారు. సికింద్రాబాద్ ప్యాట్నీ సెంటర్ నుంచి శామీర్‌పేట్, ప్యార డైజ్ నుంచి కొంపల్లి, మేడ్చల్ వరకు చేపట్టనున్న ఎలివేటెడ్ కారిడార్ల నిర్మా ణానికి అవసరమైన రక్షణ శాఖ భూమిని అప్పగించేందుకు, అదే విధంగా ప్రైవేట్ నస్థలాల సేకరణ, బాధితులకు నష్టపరిహారాన్ని చెల్లించేటువంటి కీలక నిర్ణయాలపై సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేం ద్ర రక్షణ శాఖ సంయుక్త కార్యదర్శి రాఖేశ్ మిట్టల్, రాష్ట్ర ప్రభుత్వ ప్రిని ్సపాల్ సెక్రటరీ దాన కిషోర్‌లతో అంతర్గత సమావేశమైయ్యారు.

### ఆస్తి పన్ను వసూళ్లలో వేగం పెంచండి

బేగంపేట ఏప్రిల్ 7,ప్రభాతవార్త

ఆస్తి పన్ను వసూళ్లలో వేగం పెంచాలంటూ బేగంపేట డిప్యూటీ కమీషనర్ డాకు నాయక్ సిబ్బందిని ఆదేశించారు. సోమవారం బేగంపేట జీహెచ్ఎంసీ కార్యాలయంలో ప్రాపర్టీ టాక్స్ ఎర్లీ బర్డ్ కలెక్షన్ మీద ట్యాక్స్ సిబ్బందితో డీసీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేసారు.ఆస్తి పన్ను వసూళ్లలో మరింత వేగం పెంచాలని సూచించారు.గత ఏడాది బేగంపేట సర్కిల్ నుంచి 49కోట్ల రూపాయల కలెక్షన్ చేసారని,ఈ ఏడాది దాన్ని అధిగమిం చాలని సిబ్బందిని డీసీ ఆదేశించారు.ఐదుశాతం రాయితీ ఇస్తు న్న విష యాన్ని ప్రజలకు చేరవేయాలని,ఆయన సిబ్బందికి సూచించారు

### అక్రమ వసూళ్లకు పాల్పడుతూ ఇద్దరు అరెస్ట్





మెహిదీపట్నం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త : ఓ రౌడీ షీటర్ తో పాటు, పలు కేసుల్లో ఉన్న మరో వ్యక్తితో కలిసి స్థానిక ప్రజలను కత్తి చూపెట్టి బెదిరించి, వసూళ్లకు పాల్పడుతున్న ఇద్దరు పాత నేరస్తులను టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకొని రిమాండ్కు తర లించిన సంఘటన గోల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. టాస్క్ ఫోర్స్ డిప్యూటీ పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ రావు సోమవారం ఒక ప్రకటనలో వివరాల ను వెల్లడించారు... గోల్కొండ ప్రాంతానికి చెందిన సయ్యద్ నవాజ్ అలియాస్ నవాజ్ 22 (రౌడీ షీటర్) ఏసీ టెక్నీషియన్, అదే ప్రాంతానికి చెందిన కాజా మొయినుద్దీన్ ఖాన్ అలియాస్ ఇర్షాద్ ముస్సా, అలి యాస్ దావూద్ అలీ ఖాన్, అలియాస్ దావూద్ ఎండి గౌస్ 34 వ్యాపారం నగరంలో ఇతనిపై పలు పోలీస్ స్టేషన్లో పరిధిలో కేసులు నమోదయ్యాయి. సయ్యద్ నవాజ్, ఖాజా మొయినాద్దీన్ ఖాన్లు ఇద్దరు మిత్రులు అయితే గత కొన్ని రోజులుగా కత్తి పట్టుకొని స్థానికం గా ఉన్న ఓ మటన్ షాప్ యజమానిని బెదిరించి అక్రమంగా డబ్బులు వసూళ్లకు పాల్పడినట్లు పోలీసు లు తెలిపారు అయితే మరణ ఆయుధం కత్తి పట్టుకొని బస్తీలలో తిరుగుతున్న ఇద్దరిని టాస్క్ ఫోర్స్ పోలీసులు, గోల్కొండ పోలీసులు సంయుక్తంగా వీరిని పట్టు కొని, వీరి వద్ద కత్తిని స్వాధీనం చేసుకొని, కేసు నమో దు చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

### తెలుగు విశ్వవిద్యాలయం ప్రచురణలకు 60శాతం రాయితీ

**నాంపల్లి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** తెలుగు విశ్వవిద్యాలయం ప్రచురణల విభాగం ప్రచురించిన పలు గ్రంథాలను 60 శాతం రాయితీతో విక్రయించడానికి ప్రత్యేక పుస్తక ప్రదర్శనను నిర్వహించనున్నట్లు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు తెలిపారు. ఈ నెల 8వ తేదీ మంగళవారం నుండి 17వ తేదీ గురువారం వరకు విశ్వవిద్యాలయ నాంపల్లి ప్రాంగణంలోని పుస్తక విక్రయ కేంద్రంలో ఉదయం 10 నుండి సాయంత్రం 5గంటల వరకు ప్రతీ పుస్తకంపై ఈ రాయితీని ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. తెలుగు విశ్వవిద్యాలయ పుస్తక ప్రదర్శనలో ప్రాచీన గ్రంథాలు, సాహిత్యం, నిఘంటువులు, సంగీత నృత్య గ్రంథాలు, భారత భాగవతాలు, ప్రబంధాలు, పురాణాలు, పంచకావ్యాలు, ఇతిహాసాలు, చరిత్ర గ్రంథాలు, పోటీ పరీక్షలకు ఉపయుక్తమయ్యే పుస్తకాలు తగ్గింపు ధరలతో విక్రయానికి సిద్ధంగా ఉన్నాయని, ప్రతీఒక్కరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని రిజిస్ట్రార్ హనుమంతరావు సూచించారు.

### బాధ్యతలు చేపట్టిన సిటీ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్




సిటీ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ బాధ్యతలు చేపట్టిన దృశ్యం. చిత్రంలో అధ్యక్షుడు పసుల నవీన్ తదితరులు

**హైదరాబాద్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త**

హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నికైన పసుల నవీన్ కార్యవర్గము సోమవారము సిటీ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ హాలులో ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలను స్వీకరించింది. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ న్యాయవాదుల సంక్షేమం కోసం తమ కమిటీ కృషి చేస్తుందని తెలిపారు. సిటీ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ సభ్యులకు నిత్యం అందుబాటులో ఉండి బార్ అసోసియేషన్ అభివృద్ధికై వారి సలహాలు, సూచనలను స్వీకరిస్తామన్నారు. సిటీ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు ఎవరైనా మరణించినచో వారి అంత్రక్రియల కోసం ఐదు వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు బార్ అసోసియేషన్ తరపున అందజేస్తామని పేర్కొన్నారు. అలాగే బార్ అసోసియేషన్ సిబ్బందికి ప్రతి ఏటా మూడు జతల యూనిఫామ్ అందజేస్తామన్నారు, ప్రమాదవశాత్తు మరణిస్తే 2 లక్షల రూపాయలు, అంత్రక్రియల కోసం పదివేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు బార్ అసోసియేషన్ తరపున అందజేస్తామని తెలిపారు.

### బిజెపి పటిష్టతకు కలిసికట్టుగా కృషి చేయాలి



బిజెపి వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ జెండాను ఎగుర వేసిన కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్

**బేగంబజార్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ పటిష్ట త కొరకు నాయకులు, కార్యకర్తలు కలిసి కట్టుగా కృషి చేయాలని జాంబాగ్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్ పేర్కొన్నారు. బిజెపి వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని జాంబాగ్ డివిజన్‌లోని హిందీనగర్‌లో బిజెపి పార్టీ జెండాను కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ ఎగురవేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి బిజెపి రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### పేదలకు చేయూత సిఎం సహాయ నిధి



**కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**

శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీకి చెందిన తొట్ల ప్రకాష్ కుమార్ కి వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా మంజూరైన నలభై రెండు వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును బాధిత కుటుంబానికి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని, ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పునరుద్ఘాటించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు, అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె ఆర్ కె రాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ధనాన్ని సద్వినియోగం చేస్తే జీవితం ధన్యం

-సిబిఐ కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ నాగమారుతీ శర్మ




జస్టిస్ నాగమారుతిశర్మను సత్కరించిన దృశ్యం

**చిక్కడపల్లి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:**

సంపాదించిన ధనాన్ని సద్వినియోగం చేస్తే వారి జీవితం ధన్యం అని సిబిఐ కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ నాగమారుతీ శర్మ అన్నారు. సోమవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభ లోని కళా లలిత కళా వేదిక పై కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్ నిర్వహణలో శ్రీ రామ నీ నామమెంతో రుచిరా అనే శీర్షికన భక్తి గీతాలు గానం జరిగింది. చింతలపాటి మూర్తి, లక్ష్మీ రమ, రాజ్య లక్ష్మీ ఓరుగంటి, ఫణి, రమణి లు మధురమైన పాటలతో ప్రేక్షకులను పరవసులను చేశారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జస్టిస్ నాగమారుతీ శర్మ మాట్లాడుతూ రాముడు ఆదర్శ వంతునిగా యుగాలుగా నిలిచి వుంటానికి కారణం ధర్మాన్ని ఆచరించటం కారణం అన్నారు. గాయకుడు మూర్తి మాట్లాడుతూ బెయిలు కోసం లక్షలు ఇవ్వజూపిన తిరస్కరించిన వ్యక్తి నాగమారుతీ శర్మ అనీ అయన ధర్మాన్ని చెప్పటం కాదు పాటిస్తారని వివరించారు. అధ్యక్షత వహించిన కిన్నెర రఘురాం మాట్లాడుతూ నాగ మారుతీ శర్మ లాంటి న్యాయ మూర్తి లు ఏ కొందరు వున్నా సమాజం పరిస్థితులు మారుతాయి అన్నారు.

## సిద్దేశ్వర్ పటేల్ ఆమరణ నిరాహారదీక్షకు బిసి సంఘాలు సంఘీభావం



సిద్దేశ్వర్‌పటేల్ దీక్షకు సంఘీభావం తెలియజేస్తున్న ఆళ్ల రామకృష్ణ, నరేందర్‌గౌడ్, ప్రసాద్‌గౌడ్ తదితరులు

**సైఫాబాద్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** తెలంగాణ ముద్దు బిడ్డ, పోరాట యోధుడు బిసి ఆజాది జెఎసి ఛైర్మన్ బత్తుల సిద్దేశ్వర్ పటేల్ ఢిల్లీలో బిసి డిమాండ్ల సాధన కోసం చేస్తున్న ఆమరణ నిరాహాదీక్షకు పలు బిసి సంఘాలు సంఘీభావాన్ని ప్రకటించాయి. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ అమోదించిన బిసి బిల్లును పార్లమెంట్‌లో అమోదించి 9వ షెడ్యూల్డ్‌లో చేర్చాలని, కేంద్రం చేపడుతున్న జాతీయ జనగణనలో కులగణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ సిద్దేశ్వర్ ఢిల్లీలో చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష నేటికి 7వ రోజుకు చేరుకుంది. దీన్ని పురస్కరించుకుని సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నేషనల్ బిసి ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షుడు ఆళ్ల రామకృష్ణ వివిధ బిసి సంఘాల నేతలు మేకపోతుల నరేందర్‌గౌడ్, బొంగు ప్రసాద్‌గౌడ్, కిరణ్‌కుమార్ గౌడ్, సతీష్‌కుమార్ పటేల్‌తో కలిసి మాట్లాడుతూ 7 రోజులుగా ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్న సిద్దేశ్వర్ పటేల్ ఆరోగ్యం క్షీణించిందని తక్షణమే కే ంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకుని తగిన హామీ ఇచ్చి నిరాహారదీక్ష విరమింప జేయాలని కోరారు. లేని పక్షంలో ఆయనప్రాణాలకే ప్రమాదం ఏర్పడుతుందని హెచ్చరించారు. ఢిల్లీలోని జంతర మంతర్ వద్ద ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్నసిద్దేశ్వర్‌ను పోలీసులు ఇటీవల అరెస్టు చేయడంతో ఆయన తెలంగాణ భవన్‌లో ఆమరణ నిరాహారదీక్ష కొనసాగిస్తున్నారని చెప్పారు. ఆయన దీక్షకు పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ తోపాటు రాష్ట్ర మంత్రులు, ఆనేక బిసి సంఘాల జాతీయ, రాష్ట్ర నాయకులు సంఘీభావం తెలియజేయడం జరిగిందన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని, అలాగే రాష్ట్రంలో ఉన్న బిజెపి కేంద్ర మంత్రులు, ఎంపిలు కూడా కేంద్ర ప్రభుత్వంపై వత్తిడీ తీసుకువచ్చి బిసిల డిమాండ్ల అమలుకు కృషి చేయాలని ఆళ్ల రామకృష్ణ డిమాండ్ చేశారు.

## మంచినీటి సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



గంధంగూడలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్

**నార్సింగి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్‌లోని గంధంగూడ, బైరాగిగూడ ప్రాంతాలలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు సోమవారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి, ప్రేమ్ కుమార్‌లు మాట్లాడుతూ నీటి సమస్య తీవ్రమైందని, ప్రజలు తాగునీరు, వాడుకునే నీటికి నిత్యం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇళ్లల్లో వేసుకున్న బోర్లు ఎండిపోయాయని, జల మండలి నుంచి రావాల్సిన నీరు పది రోజులకు ఒకమారు సరఫరా చేస్తున్నారని తెలిపారు. ట్యాంకర్ల నీరు కొనలేక పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. జల మండలి ఉన్నతాధికారులతో మాట్లాడి వేసవి ముగిసేంత వరకు నీటి ఇబ్బందులు రాకుండా, కనీసం వారానికి మూడు సార్లు నీటి సరఫరా జరిగేలా చూడాలని ఎమ్మెల్యేను కోరామని వివరించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ జల మండలి అధికారులకు ఫోన్ చేసి నీటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. ఎమ్మెల్యే స్పందన పట్ల కాంగ్రెస్ నాయకులు సంతోషంను వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన వారిలో కాంగ్రెస్ నాయకులు బోగాల శ్రీనివాస్, కృష్ణ సాగర్, అంకం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### మహిళలను కోటీశ్వరులను చేసేందుకు సర్కారు కృషి : ప్రత్యేక అధికారి శ్రీధర్



బండ్లగూడ కార్పోరేషన్ కార్యాలయంలో ఇందిర మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న ప్రత్యేక అధికారి శ్రీధర్, కమీషనర్ శరత్‌చంద్రల దృశ్యం

**నార్సింగి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** మహిళలను కోటీశ్వరులను చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ ప్రత్యేక అధికారి పి.శ్రీధర్ పేర్కొన్నారు. సోమవారం బండ్లగూడ కార్పోరేషన్ కార్యాలయంలో "ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్"ను కమీషనర్ బి.శరత్‌చంద్రతో కలిసి ప్రేత్యకాధికారి శ్రీధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి మహిళా సాధికారతకు పెద్దపీఠ వేస్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగానే ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ఏర్పాటు చేసి, ఉపాధి అవకాశాలను కల్పించారన్నారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు సీఎం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకే బండ్లగూడ కార్పోరేషన్‌లో ఈ క్యాంటీన్‌ను ప్రారంభించామన్నారు. ఈ క్యాంటీన్ నిర్వాహణను అస్రా మహిళా పొదుపు సంఘంకు అప్పగించామని వివరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ మంజులత, డిఇఇ యాదయ్య, ఆర్ఓ శివ కుమార్, సెక్షన్ అధికారులు, అసిస్టెంట్లు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది, ఆర్‌పిలు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

### భక్తిమార్గమే అన్నింటికి ఆచరణయోగ్యమైన మార్గం



గానం చేస్తున్న ఎం.వి.రమణకుమారి, ఎంవి.సుబ్బలక్ష్మి

**చిక్కడపల్లి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** భక్తిమార్గమే అన్నింటికి ఆచరణయోగ్యమైన మార్గం అని ప్రముఖ గాయనీమణులు ఎం.వి.రమణకుమారి, ఎంవి.సుబ్బలక్ష్మి అన్నారు. సోమవారం శ్రీరామనవమి ఉత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక బాగ్‌అంబర్‌పేట లోని శ్రీరామమందిరంలో భక్తిగీత విభావరి కార్యక్రమం జరిగింది. రాగరాగిణి సాహితీ, సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.వి.రమణకుమారి, ఎంవి.సుబ్బలక్ష్మి స్వరసారథ్యంలో నిర్వహించిన భక్తిగీత విభావరిలో గాయనీ గాయకులు శ్రీధర్, మోహన్‌కుమార్ తదితరులు భక్తిగీతాలాపన కన్నులపండువగా సాగింది. 'రామచంద్రుడీతడు. .రఘువీరుడు, శ్రీసీతారాముల కళ్యాణం, అంతయునీవే హరిపుండరీకాక్ష, రాముడు-రాఘవుడు, జగదబిరాముడు, దేవదేవంభజే, రామయ్యతండ్రి ఓ రామయ్య తండ్రి తదితర రాముడుపై పాడిన భక్తిగీతాలు అందరిని ఆధ్యాత్మికసాగరంలో తేలియాడించాయి.

### ఘనంగా బిజెపి అవిర్భావ దినోత్సవం



**అత్తాపూర్ ఏప్రిల్7, ప్రభాతవార్త :**

రాజేంద్రనగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు బాబురావు ఆధ్వర్యంలో బిజెపి 45వ వ్యవస్థాపక దినోతవాన్ని బుద్వేల్ ,రాజేంద్రనగర్ అంబేడ్కర్ చౌరస్తాలో జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్ ,మక్తల్ ప్రభారి రాష్ట్ర మాజీ యువమోర్చా కార్యదర్శి ఒక్కబాల్ రెడ్డి విచ్చేసి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....1980 నాటి నుండి నేటి వరకు నేషన్ ఫస్ట్ పార్టీ సెకండ్ ,సెల్ఫ్ లాస్ట్ అనే నినాదంతో ముందుకు వెళ్ళుతూ అంత్యోదయ సిద్ధాంతాన్ని ఆధారంగా పనిచేస్తూ, పార్టీ 2 ఎంపీ సీట్లతో ప్రారంభమై, నేడు 15 రాష్ట్రాలలో అధికారంలో ఉన్నామంటే, కోట్లలాది మంది కార్యకర్తల నిబద్ధత, జాతీయభావం కారణంగా.. పార్టీకోసం తమ జీవితాలను త్యాగం చేసిన నాయకులు మరియు కార్యకర్తలందరినీ స్మరణ చేసుకుంటూ కార్యకర్తలందరికి "పార్టీ ఆవిర్భావ దినోత్సవ"శుభాకాంక్షలు తెలిపాయజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు కోరని సదానందం డివిజన్ ప్రధాన కార్యదర్శి బండారి బాలకృష్ణ కోరని క్రాంతి రాఘవేంద్ర చారి రాపర్తి రాకేష్ గౌడ్ డి రాజ్ కుమార్ యాదవ్ బెక్కం గోపాల్ శేఖర్ గౌడ్, సాయి కుమార్ తొండుపల్లి మల్లేష్ డి శ్రీధర్ యాదవ్ రఘుమా రెడ్డి సరితా రెడ్డి తదితరులు పాల్గొన్నారు

### విద్యార్థులను అభిరుచులకు అనుగుణంగా ప్రోత్సాహం అందించాలి



స్కూల్ ఫుడ్ ఫెస్టివల్‌లో పాల్గొన్న చిన్నారులు.

**యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 7, ప్రభాతవార్తా**

విద్యార్థులకు చిన్ననాటి నుంచే చదువుతో పాటు పాఠశాలలో అన్ని రకాల విషయాలలో ప్రోత్సాహం అందించాలని పాఠశాల చైర్మన్ కొల్లి లక్ష్మణ్‌రావు అన్నారు. సోమవారం వెంగళ్‌రావునగర్‌లోని శ్రీ నిధి విశ్వభారతి స్వీట్ ఏంజెల్స్ స్కూల్‌లో ఫుడ్ ఫెస్టివల్‌ను నిర్వహించారు. చిన్నారులు వారి అభిరుచులకు అనుగుణంగా నోరూరించే విధంగా పలు రకాల వంటకాలను ఇళ్ల వద్దే తయారు చేయించుకుని తీసుకువచ్చి పాఠశాలలో ప్రదర్శనలో ఉంచారు. ఘుమఘుమలాడే వంటకాలతో చిన్నారులు నోరూరించేలా పలు రకాల వంటకాలను ప్రదర్శనలో ఉంచారు. పాఠశాలలో చదువుతో పాటు మన సంస్కృతీ సంప్రదాయాలు అద్దంపట్టేలా పండుగ పర్వదినాలను కులమతాలకు అతీతంగా జరుపుకునే పలు రకాల అంశాలను కూడా భోదించటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గీత, వైస్ ప్రిన్సిపల్ విమల, రాజేశ్వరి, ఇంచార్జ్ కుముదవల్లి పాల్గొన్నారు.

### అత్యంత వైభవంగా శ్రీ రామనవమి మహోత్సవాలు



దూద్‌బౌలి మహరాజ్‌గంజ్‌లోని శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో జరిగిన శ్రీ రామ నవమి మహోత్సవాలలో పాల్గొన్న భక్తులు

**చార్మినార్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** పాతనగరంలోని పలు ప్రాంతాలలో శ్రీ రామ నవమి మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులు దేవాలయాలలో పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పాతబస్తీలోని పలు బస్తీలలో శ్రీ రామ నవమి సందర్భంగా శోభా యాత్రలు అత్యంత వైభంగా జరిగాయి. దూద్‌బౌలి మహరాజ్ గంజ్‌లోని శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో జరిగిన శ్రీ సీతా రాముల కల్యాణ వహోత్సవంలో స్థానిక పోచమ్మ మందిరం కమిటి అధ్యక్షులు సుంకరి హనుమంతరావు, శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవాలయం ధర్మకర్త సింగం హన్మంతరావు, సీనియర్ టిడిపి నాయకులు రవీందర్ గౌడ్, నాగరాజు దంపతులు, సుధాకర్ దంపతులు, శైలజ దంపతులు, శేఖర్ రెడ్డి దంపతులు, పూజారి సత్యనారాయణ పాల్గొన్నారు. దేవాలయం ఆవరణలో ఆదివారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది. కాగా శ్రీ రామ నవమి సందర్భంగా దక్షిణ మండలం పోలీసులు గట్టి బందో బస్తు ఏర్పాటు చేశారు.

# 14న 'భారత రాజ్యాంగ రక్షణ ర్యాలీ'




సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేష్‌చౌహాన్. చిత్రంలో రాజేష్‌నాయక్ తదితరులు

**సైఫాబాద్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని గిరిజన శక్తి రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీన ' భారత రాజ్యాంగ రక్షణ ర్యాలీ'ని నిర్వహిస్తున్నామని పలు గిరిజన సంఘాలు తెలిపాయి. ఈ ర్యాలీలో ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టిలు సూట్లు, బూట్లు ధరించి, రాజ్యాంగాన్ని చేబూని పెద్ద ఎత్తున పాల్గొనాలని గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షుడు డా.వెంటకేష్‌చౌహాన్ పిలుపునిచ్చారు. సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గిరిజన సంఘాల జెఎసి ఛైర్మన్ రాజేష్‌నాయక్‌తో కలిసి మాట్లాడుతూ ఈ ర్యాలీ 14వ తేదీన బషీర్‌బాగ్ లోని డా.బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం నుంచి బయలుదేరి సచివాలయం సమీపంలోని 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగుతుందని చెప్పారు. నేడు భారత రాజ్యాంగం ప్రమాదంలో పడిందని, కేం ద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో ఉందని, పేద, గిరిజన, దళిత బహుజన వర్గాలకు అన్యాయం చేసేందుకు కుట్ర పన్నుతున్నదని ఆరోపించారు. గిరిజన భాష 'గోరి బోలి' ను కేంద్రం గుర్తించకుండా అవమానిస్తున్నదని, అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలైన 8వ షెడూ ్యల్డ్‌లో చేర్చలేదని ధ్వజమెత్తారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత సబ్బండ ప్రజలపైన ఉందని చెప్పారు. ఈ సమావేశంలో గిరిజన నాయకులు కార్తిక్‌నాయక్, భరత్, చిరంజీవి, మున్నా, శంకర్, ప్రవీణ్, శివా చౌహాన్, ఐతరాజు అంబేందర్, రమేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తున్న బిజెపి : ఎమ్మెల్యే శ్రీగణేష్,సుజాత




4వ వార్డులో జై బాపూ,జై బీమ్ సంవిధాన్ రా ్యలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్,కో-ఆర్డినేటర్ కల్వ సుజాత తదితరులు

**కంటోన్మెంట్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కూని చేస్తున్న బిజెపికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్, కాంగ్రెస్ కో-ఆర్డినేటర్ కల్వ సుజాతలు పిలుపునిచ్చారు. ఏఐసిసి తలపెట్టిన జై బాపూ, జై బీమ్,జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం సాయంత్రం 4వ వార్డులో తలపెట్టిన ర్యాలీకి వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ముందుగా పికెట్ గాంధీ నగర్‌లోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి బారీ ర్యాలీతో పికెట్ చౌరసస్తాలోని అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించిన ర్యాలీకి కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి రావడంతో అనూహ్య స్పందన లభించింది. ఈ ఎసందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన ఈ రాజ్యాంగ విలువలను చాటి చెప్పేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేతలు దుద్దు సత్య నారాయణ, ఎస్. వెంకటేశ్, రాంమోహన్, చిర్రబోయిన సంతోష్ యాదవ్, చిర్రబోయిన వైష్ణవి, ముప్పిడి మధుకర్, నాగినేని సరిత, ధనలక్ష్మి, సురేఖ, ఎస్.వెంకటేష్, శ్రీరామ్, ఆనంద్, నాగేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### నియోజకవర్గాల పునర్విభజన అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం



గన్నిమర్చంట్ ఆధ్వర్యంలో పూజలు చేసిన బోనాలశ్రీనివాస్‌గుప్త

**అఫ్జల్‌గంజ్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** నియోజకవర్గాల పునర్విభజన అంశంపై ఈనెల 11వ తేదిన ప్రజా ఏక్తాపార్టీఆధ్వర్యంలో నియోజవర్గాల పునర్విభజన అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జాతీయఅధ్యక్షులు బోనాల శ్రీనివాస్‌గుప్త తెలిపారు. అంతకుముందు గన్నిమర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగినకార్యక్రమంలో పాల్గొన్ని పూజలు చేశారు. అనంతరం ఆయన తన పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ ప్రజా ఏక్తా పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్‌గుప్త మాట్లాడుతూ నియోజకవర్గాల పునర్విభజన అంశంపైప్రజల్లో అవగాహన కల్పించేందుకు గౌలిగూడలోని పార్టీ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశంపై ప్రత్యేకసమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశాలలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్ని నియోజకవర్గాల అంశంపై చర్చ కొనసాగుతుందన్నారు. ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

### 11న టిఎన్‌జిఓ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

**గన్‌ఫౌండ్రి, ఏప్రిల్ 7ప్రభాతవార్త:** తలసిమియా రోగుల ప్రాణాలను నిలిపేందుకుగాను ప్రతియేటా టిఎన్‌జిఓ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిభిరం నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ నాన్‌గజిటెడ్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎం ముజీబ్‌హుస్సేనీలు తెలిపారు. ఈనెల 11వ తేదిన నిర్వహించే మెగా రక్తదాన శిభిరం పోస్టర్‌ను జిల్లా అధ్యక్షులు విక్రమ్‌కుమార్, కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్, ఇఎన్‌టి ఆసుపత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ ఆనందచార్య, ఆర్ఎంఓ డాక్టర్ అనిల్ కుమార్, ఇఎన్‌టి యూనిట్ అధ్యక్షులు తూముకుంట రాజు, రవికుమార్, కలిసి ఆవిష్కరించారు.

### రాందేవ్‌రావ్ హాస్పటల్ ఆధ్వర్యంలో తల్లి పిల్లల వైద్య శిబిరం

**కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**

ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆరోగ్యాకరమైన ప్రారంభాలు, ఆశాజనకమైన భవిష్యత్తులు అనే నినాదంతో ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ్య సంస్థ వారు తల్లి పిల్లల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. దీన్ని పురస్కరించుకొని రాందేవ్‌రావ్ హాస్పటల్ వారు సోమవారం తల్లి పిల్లల వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం 8.30 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉచితంగా గైనెకలజీ కన్సల్టేషన్, పెడియట్రిక్ కన్సల్టేషన్, మామోగ్రఫీ (రొమ్ము క్యాన్సర్ (స్క్రీనింగ్), హెచ్ పి వి వాక్సినేషన్ (ఫస్ట్ డోస్ మాత్రమే), జి ఆర్ బి ఎస్, పాప్ స్మియర్‌పరీక్షలను నిర్వహించారు. ఈ క్యాంపు నందు 60 మంది చిన్న పిల్లలకు 40 మంది పెద్దలకు హెచ్పివి వాక్సిన్ ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి డాక్టర్లు మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటే సమాజం ఆరోగ్యంగా ఉంటుందనీ తద్వారా ఆ కుటుంబం, దేశం సుభిక్షంగా ఉంటుందని తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులు అనే నినాదంతో పిల్లలు ఆరోగ్యంగా ఉండాలని ఉచిత హెచ్పివి వాక్సినేషన్ ఇవ్వడం ద్వారా పిల్లలకు సర్వైకల్, ఇతర క్యాన్సర్ ని నివారించవచ్చని తెలిపారు.

### పేదల పాలిట వరంగా సిఎం సహాయ నిధి : రామకృష్ణారెడ్డి



రేఖ కుటుంబ సభ్యులకు సిఎం సహాయ నిధి చెక్కును అందజేస్తున్న మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి.

**నార్సింగి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** పేదల పాలిట సిఎం సహాయ నిధి వరంగా మారిందని మణికొండ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మణికొండ మున్సిపల్ శివాజీనగర్‌కు చెందిన రేఖ కుటుంబ సభ్యులకు సీఎం సహాయ నిధి చెక్కును రామకృష్ణారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో పేద ప్రజలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. ఎప్పుడు కాంగ్రెస్ సర్కారు వచ్చినా గరీబోళ్లకు మేలు జరుగుతుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నిరంతరం నిరుపేదల బాగు కోసమే సంక్షేమాభివృద్ధి పనులు చేపడుతున్నారన్నారు. అప్పులు పాలైన తెలంగాణను గాడిన పెడుతూనే అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు శ్రమిస్తున్నారన్నారు. ఉచిత కరెంటు, ఉచిత ఆర్టీసి బస్సు, రేషన్ షాపులలో సన్నబియ్యం, రూ.2లక్షల రుణమాఫీ, రైతుబంధు వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ అన్నదాతలు, పేదల ముఖాలలో సంతోషాన్ని చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లావణ్య నరేష్, కాంగ్రెస్ నాయకులు బుద్దోలు శ్రీరాములు, ఏర్పుల కుమార్, శ్రవణ్, శివగంగ, గంగాధర్, విజయ్ రెడ్డి పలువురు పాల్గొన్నారు.

### శ్రీదాస్ ఆంజనేయ స్వామి షెడ్డు ప్రారంభోత్సవం



షెడ్డును ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

**కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**

కూకట్పల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం అనుబంధాలయమైన శ్రీ దాసాంజనేయ స్వామి దేవస్థానం ముందు భాగమున రేకుల షెడ్డును కూకట్పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ కురుమయ్య గారి నవీన్ రావు సోమవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లికి చెందిన పారిశ్రామికవేత్త కురుమయ్యగారి కొండలరావు, గొట్టుముక్కల వెంగళరావు, కురుమయ్య గారి నర్సింగ్ రావు, వడ్డేపల్లి రాజేశ్వరరావు, రామాలయం చైర్మన్ తులసి రావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, ఇతర గ్రామ పెద్దలు, మాజీ దేవస్థాన చైర్మన్లు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీదాసాంజనేయ స్వామివారికి వడ్డేపల్లి ప్రత్యేక పూజలు



స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహిస్తున్న వడ్డేపల్లి రాజేశ్వరరావు

**వివేకానందనగర్ కాలనీ, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**

కూకట్ పల్లీ శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన బతుకమ్మ వేదిక (షెడ్డు) ప్రారంభోత్సవంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర రావు పాల్గొని శ్రీ దాసాంజనేయ స్వామివారికి నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావునీ ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లీ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ కురుమయ్యగారి నవీన్ రావు, కురుమయ్యగారి కొండలరావు, గొట్టుముక్కల వెంగళరావు, కురుమయ్య గారి నర్సింగ్ రావు, రామాలయం చైర్మన్ తులసి రావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

### పేదల అభ్యున్నతి కోసం పాటు పడుతున్న ప్రభుత్వం



కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**చార్మినార్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల అభ్యున్నతి కోసం పాటు పడుతున్నదని బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్ అన్నారు. పాతబస్తీలో సోమవారం జరిగిన సమావేశంలో బహదూర్‌పుర నియోజకవర్గానికి చెందిన డివిజన్ల కాంగ్రెస్ అధ్యక్షులతో కలిసి రాజేష్ కుమార్ జై బాపు, జై భీం జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బహదూర్‌పుర నియోజకవర్గంలోని డివిజన్ల అధ్యక్షులు మహ్మద్ నజీర్ ఖాన్, భాను చందర్ యాదవ్, హమీరుద్దీన్, నాసిర్ ఫారూఖి, గులాంనబీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అబేద్ అలీ, మీర్ మహ్మద్ అలీతో పాటు పలువురు పాల్గొన్నారు.

### రాజగోపాల్ గౌడ్‌ను కలిసిన బిజెపి నాయకులు



**అత్తాపూర్ ఏప్రిల్7, ప్రభాతవార్త :**

రంగారెడ్డి జిల్లా బిజెపి పార్టీ రూరల్ అధ్యక్షుడుగా నియామకమైన రాజగోపాల్ గౌడ్ ను రాజేందర్ నగర్ డివిజన్ బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి పసుపుల సందీప్ ముదిరాజ్. మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కారించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో హరికిషన్ జి, రజినీకాంత్ గుప్తా, మల్లేష్ చారి, సుధాకర్ రెడ్డి, విజయ్ యాదవ్, రాజ్ కుమార్, పాల్గొన్నారు...

## నారాయణ్ సేవా సంస్థాన్ సేవలు అభినందనీయం

**-శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**



దివ్యాంగురాలైన చిన్నారితో మాట్లాడుతున్న శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**సైదాబాద్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** దివ్యాంగులకు నారాయణ్ సేవా సంస్థాన్ అందిస్తున్న సేవలు అభినందనీయమని తెలంగాణా శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. నారాయణ్ సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో చంపాపేటలోని మినర్వ గార్డెన్స్ లో దివ్యాంగులకు ఉచిత ఆపరేషన్ ఎంపిక, కృత్రిమ అవయవాలు, కాలిపర్ కొలత ఎంపిక శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణా శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతులు, కాళ్లు లేని వారికి కృత్రిమ అవయవాలు అందించడానికి నారాయణ్ సేవా సంస్థాన్ చేస్తున్న కృషిని అభినందించారు. కేవలం పట్టణ ప్రాంతాల్లోనే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఇటువంటి శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వం తరపున కూడా ఎలాంటి సహాయం కావాలన్నా అందించడానికి సిద్దంగా ఉన్నామని అన్నారు. శిబిరంలో దాదాపు 1200 మంది దివ్యాంగులు తమ పేర్లను నమోదు చేసుకున్నారని, వారికి రెండు నెలల్లో నాణ్యతతో కూడిన కృత్రిమ అవయవాలు అందజేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వందనా అగర్వాల్, దికందర్ చౌబీసా, భగవాన్ ప్రసాద్, హరి ప్రసాద్, ఆల్ ఇండియా అగర్వాల్ మహాసభ తెలంగాణా అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

### బిజెపితోనే అభివృద్ధి సాధ్యం : కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీ



బిజెపి పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీ తదితరులు

**మలక్ పేట ,ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** బిజెపితోనే అభివృద్ధి సాధ్యమని ముసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీ పేర్కొన్నారు. బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని డివిజన్ లోని సలీంనగర్, బాలదానమ్మ బస్తి, కృష్ణ తులసి నగర్ కమ్యునిటీహాల్, టీ జంక్షన్, శాలివాహన నగర్ తదితర ప్రాంతాలలో జరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి బిజెపి పార్టీ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీజేపీ పార్టీని బలోపేతం చేసి నవ భారతదేశాన్ని నిర్మించడంలో సహాయపడుతున్న పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆమె కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాదగిరి రెడ్డి, సురేందర్ రెడ్డి, రమేష్ రెడ్డి, గౌర దేవేందర్, యాదగిరి సురేందర్, కొప్పుల దినేష్, గణేష్, లక్ష్మణ్ ,సందీప్, విశాల్ పాల్గొన్నారు.

### బోడుప్పల్లో సీతారాముల కళ్యాణం.. కమనీయం...



**బోడుప్పల్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ దగ్గర సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ , డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ ఆధ్వర్యంలో సీతారామ కళ్యాణం కనుల విందుగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ విచ్చేసినారు. కళ్యాణానికి బోడుప్పల్ పట్టణ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహ్మారెడ్డి, నాయకులు బొబ్బల లక్ష్మారెడ్డి, బొమ్మక్ రమేష్ ,కొత్త దుర్గమ్మ గౌడ్ ,తోటకూర రవి యాదవ్ ,బొమ్మక్ కళ్యాణ్ , రాసాల నరసింగరావు యాదవ్ ,ఎర్రగుంట్ల సత్యమూర్తి యాదవ్, మన్నె ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

**- మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి**



ఉచిత వైద్య శిబిరంలో మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి ,మాజీ కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి

**మేడిపల్లి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సేవ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ శిబిరంలో ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేయడం జరిగిందని, సేవ్ హాస్పిటల్ నందు కార్డియాలజీ, యూరాలజీ,న్యూరాలజీ,జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, గైనకాలజీ,పీడియాట్రిక్స్ మొదలైన సేవలు తక్కువ ధరలకే సామాన్యులకు అందుబాటులో ఉన్నాయని ప్రజలందరూ ఈ సేవలను వినియోగించుకోవాలని హాస్పిటల్ ఎం.డి సామ రాజి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ.. వైద్య శిబిరాల్లో ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం వల్ల సకాలంలో వ్యాధి నిర్ధారణ జరుగుతుందని.. తద్వారా సకాలంలో చికిత్స పొందవచ్చన్నారు.ఇలాంటి వైద్య శిబిరాలు తరచూ ఏర్పాటు చేస్తూ ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తూ మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న సేవ్ హాస్పిటల్ యాజమాన్యానికి, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో శంకర్ రెడ్డి,మాస రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఉప్పల్లో మహిళ మెడలో పుస్తెల తాడు చోరీ

**ఉప్పల్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** ఉప్పల్లో మహిళ మెడలో గుర్తు తెలియని వ్యక్తులు పుస్తెల తాడు ఎత్తికెళ్లిన సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పల్ విజయపురికాలనీలో నివసించే విజయలక్ష్మి (40) పాల వ్యాపారం చేసి జీవనం సాగిస్తుంది. అయితే సోమవారం ఉదయం ఒక వ్యక్తి పాలు కొనుగోలు చేసేందుకు వచ్చి ఆమె వద్ద వివరాలు అడిగినట్లు తెలిపారు. ఆమె మెడలో ఉన్న సుమారు మూడు తులాల బంగారు గొలుసు తెంపుకుని పరారైనట్లు తెలిపారు. దీనిపై పోలీసులకు పిర్యాదు చేయడంతో వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. పోలీసులు పెట్రోలింగ్ సరిగ్గా చేయకపోవడం వల్లే చైన్‌స్నాచింగ్‌లు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపించారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి : మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



జ్యోతి ప్రజ్వలన చేసిన వార్షికోత్సవ వేడుకలను ప్రారంభిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి: చిత్రంలో తీగల కృష్ణారెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డిలు ఉన్నారు.

**సరూర్‌నగర్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** విద్యార్థులు సమయాన్ని వృధా చేసుకోకుండా సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ జీవితంలో అనుకున్న లక్ష్యాలను సాధించాలని తెలంగాణ రాష్ట్ర సినిమాటోగ్రఫీ, రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని మేడిబౌలిలోనున్న టికెఆర్ ఇంజనీరింగ్ కళాశాల 23వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. టికెఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ తీగల హరినాథ్ రెడ్డి, కోశాధికారి తీగల అమర్‌నాథ్‌రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కాలేజీ చైర్మన్, మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలను చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలేజీ ప్రారంభించినప్పటి నుండి వేలాది మంది విద్యార్థుల జీవితాలకు బాటలు వేస్తున్న టికెఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీని అభినందించారు. ఈ కాలేజీలో నల్గొండ ప్రాంతం నుండి కూడా చాలా మంది విద్యార్థులు వచ్చి చదువుకుంటున్నారని ఆయన అన్నారు. ఎంతో మంది ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవడం వెనుక తీగల కృష్ణారెడ్డి కృషి ఉన్నదని ఆయన ప్రశంసించారు. ఛైర్మన్ తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యా సంస్థల ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తుండడం సంతృప్తినిస్తున్నదని అన్నారు. కాగా వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాళ్లు, హెచ్ఓడిలు, లెక్చరర్లు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప్పల్ సర్కిల్‌లో ప్రోటోక్రాల్ నిబంధనలు బేఖాతర్..!

**ఉప్పల్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో అధికారులు ప్రోటోక్రాల్ నిబంధనలను అధికారులు బేఖాతర్ చేస్తున్నారు. రాజ్యాంగబద్దంగా ఎన్నికైన ప్రజాప్రతినిధుల వివరాలు విధిగా నమోదు చేసి వారిని ప్రోటోకాల్ ప్రకారం వివిధ కార్యక్రమాలకు ఆహ్వానిస్తుంటారు. దీంతో పాటు ఎన్నికైన కార్పొరేటర్లు, ఎమ్మెల్యే, ఎంపి తదితరుల పేర్లు ప్రజలకు తెలిసే విధంగా సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేస్తుంటారు. అయితే ఉప్పల్ సర్కిల్ కార్యాల యంలో అధికారులు వీటిని పాటించడం లేదు. రాజ్యాంగబద్దంగా ఎన్నికైన ప్రజాప్రతినిధుల పేర్లు బోర్డులపై ఏర్పాటు చేయకపోవడంతో పాత పేర్లు దర్శనం ఇస్తున్నాయి. నిత్యం కార్యాలయానికి వచ్చే ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు సైతం దీనిని పట్టించుకోవడం లేదు. ఉప్పల్ సర్కిల్‌లో గతంలో ఎన్నికైన కార్పొరేటర్ల పేర్లు ఇప్పటికి ఉన్నాయి. కొత్తగా ఎన్నికైన కార్పొరేటర్ల పదవి కాలం నాలుగేళ్లు పూర్తి అయినా వారి పేర్లు ఇంత వరకు బోర్డులపైకి ఎక్కడం లేదు. అదే విధంగా ఎమ్మెల్యే, ఎంపిల పేర్లు సైతం కాగితా లపై రాసి అతికించడం గమన్హారం. అధికారులు మొక్కుబడిగా విధులు నిర్వహించడం, వెళ్లిపోవడం తప్పా ప్రజలకు సంబంధించిన విషయాలపై దృష్టి కేంద్రీకరించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. పాత కార్పొరేటర్ల పదవి కాలం ముగిసి నాలుగేళ్ల పూర్తి అయినా ఇంకా వారి పేర్లు బోర్డుల పై ఉన్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఎంపి, ఎమ్మె ల్యేల పేర్లు కూడా బోర్డులపై ఏర్పాటు చేయకపోవడంపై పలు విమర్శలు వస్తున్నాయి. కొద్ది రోజుల క్రితం రామం తాపూర్‌లో జరిగిన ఒక అధికారిక కార్యక్రమానికి కార్పొరేటర్‌ను ఆహ్వానించకపోవడంతో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. అధికారులు స్పందించి దీనిపై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.





ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాప్రతినిధుల జాబితా దృశ్యం.

## ఉప్పల్ సర్కిల్‌లో రెండుగా చీలిపోయిన బిజెపి నేతలు

### -ఇద్దరు ఎమ్మెల్యేల మధ్య పోటీ
### - కొత్త కమిటీల వివాదం



ఉప్పల్ రాఘవేంద్రకాలనీలో జెండా ఆవిష్కరిస్తున్న బిజెపి డివిజన్ అధ్యక్షుడు మార్నెని పణీందర్ తదితరులు



ఉప్పల్ మహంకాళి ఆలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న బిజెపి సీనియర్ నేతలు

**ఉప్పల్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** ఉప్పల్ నియోజకవర్గంలో బిజెపి నేతల మధ్య కోల్డ్‌వార్ మొదలైంది. గతంలో బిజెపి అన్ని విభాగాల్లోను నేతలు, కార్యకర్తలు పార్టీ అధిష్టానం పిలుపు మేరకు వివిధ కార్యక్రమాలు చేపట్టేవారు. అయితే గత ఎంపి ఎన్నికల తర్వాత నేతల మధ్య గొడవలు తీవ్రతరం అయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. ఉప్పల్ నియోజకవర్గంలో గత కొద్ది దశాబ్దాలుగా బిజెపి నుంచి మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తిరుగులేని నేతగా కొనసాగుతున్నారు. అయితే గత ఎంపి ఎన్నికల్లో ఇక్కడి నుంచి మాజీ మంత్రి ఈటల రాజేందర్ ఎంపిగా గెలుపొందడం, మరో వైపు మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి సైతం బిజెపిలోకి రావడంతో రాజకీయాలు తీవ్ర మార్పులు వచ్చాయి. మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ వర్గీయులు ఒక వైపు, బేతి సుభాష్‌రెడ్డి, బిజెపి మహిళా మోర్చ అధ్యక్షురాలు డా. శిల్పారెడ్డి వర్గీయులు మరో వైపు ఉన్నారు. ఎవరికి వారు తమ వర్గం వారికే డివిజన్ అధ్యక్ష పదవుల కోసం పోటీ పడడంతో అధిష్టానం చాలా రోజుల వరకు పెండింగ్‌లో పెట్టారు. కొద్ది రోజుల క్రితం అన్యూహంగా ఉప్పల్, చిలుకా నగర్ డివిజన్ అధ్యక్ష పదవులకు కొత్త వారిని నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఆయా డివిజన్‌లోని సీనియర్లు తమను కాదని పదవులు ఇచ్చారని అధిష్టానంపై గుర్రుగా ఉన్నారు. ఏకంగా పార్టీ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటనలు జారీ చేశారు. వీరిని అధిష్టానం ఇంకా పిలిచి మాట్లాకపోవడంతో రెండు రోజుల క్రితం జరిగిన పార్టీ అవిర్భావ దినోత్సవ వేడుకలు కూడా ఎవరికి వారే చేసి తమ అధికృత నిరూపించుకుంటున్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో ఇంకా కొన్ని డివిజన్ కమిటి అధ్యక్షులను నియమించే విషయంలో కూడా స్పష్టత లేకపోవడంతో నేతలు తలలు పట్టుకుంటున్నారు. బిజెపికి ఉప్పల్ సర్కిల్‌లో రెండు డివిజన్ కార్పొరేటర్ పదవులు ఉన్నాయి. ఆయా డివిజన్‌లో సైతం తమను కాదని పదవులు ఇస్తున్నారని నేతలు గుర్రుగా ఉన్నారు. ఏదిఏమైనా బిజెపి నేతల మధ్య కోల్డ్‌వార్‌తో కార్యకర్తలు అయోమయంలో పడ్డారు. వచ్చే గ్రేటర్ ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్న నేతలు పార్టీ గొడవలు పట్టించుకోకపోవడంపై పలు విమర్శలు వస్తున్నాయి.

### దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు దోహదం : బన్నాల గీత



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ తదితరులు

**ఉప్పల్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** వేసవిలో దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు దోహదపడుతాయని చిలుకానగర్ డివిజన్ కార్పొరేట ర్ బన్నాల గీత ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం డివిజన్ పరిధిలోని సర్వే ఆఫ్ ఇండియా వద్ద మహర్షి దయానంద సరస్వతి జయంతి సందర్బంగా ఆర్య సమాజ్ ఆధ్వర్యంలో ఏర్పా టు చేసిన చలివేంద్రాన్ని ఆమె ముఖ్యఅతిథిగా హజరై ప్రారంభిం చారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఆర్య సమాజ్ ఆధ్వర్యంలో పేదలకు తమ వంతు సహకారం అందిస్తున్నారని తెలిపారు. ప్రజల కోసం పనిచేసే వారికి తగు గుర్తింపు ఉంటుందన్నారు. వేసవిలో రద్దీ ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నేతలు బన్నాల ప్రవీణ్, ఏదుల కొండల్‌రెడ్డి, కె.జగన్, శ్రీనివాస్‌యాదవ్, మహుమూద్, వేణుగోపాల్‌రెడ్డి, బాలు, పౌండే షన్ సభ్యులు మహేందర్, నరసయ్య, సత్యవతి, మూర్తి, ప్రకాష్, విజయ్, శివనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### బీరప్పగడ్డలో డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని వినతి



బీరప్పగడ్డలో డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న సినీ రచయిత సుద్దాల అశోక్ తేజ తదితరులు

**ఉప్పల్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** ఉప్పల్ బీరప్పగడ్డలో డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని ప్రముఖ సినీ కవి సుద్దాల అశోక్‌తేజ సోమవారం డిప్యూటి కమిషనర్ అంజనేయులును కలిసి విన్నవించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో స్థానిక నేతలు సుద్దాల అశోక్‌తేజ, పెద్ద స్వామి, అక్రమ్ ఆబ్‌ఖాన్ మాట్లాడుతూ బీరప్పగడ్డలో డ్రైనేజీ నిత్యం పొంగుతుందని, దీని వల్ల రోడ్డుపై మురుగునీటితో తీవ్ర ఇక్కట్లు పడుతున్నామని వారు పేర్కొన్నారు. డ్రైనేజీ నీరు రోడ్డుపై పారుతూ నిత్యం దుర్గందం వెదజల్లుతుందని, కిలోమీటర్ వరకు రోడ్డుపై నీరు పారుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని వారు కోరారు. దీనిపై కమిషనర్ అంజనేయులు స్పందిస్తూ త్వరలోనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవం



ఉప్పల్ సీతారామచంద్రస్వామి ఆలయంలో కొలువుదీరిన శ్రీ సీతారామచంద్రస్వామి దృశ్యం.

**ఉప్పల్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** ఉప్పల్ పరిసర ప్రాంతాల్లో అపర భద్రాదిగా ప్రసిద్ది గాంచిన ఉప్పల్‌లో సుప్రసిద్ద శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఆదివారం రాత్రి స్వామి వారి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయన పండితులు మొత్తుర్కిరి రాఘవదాసు, మోత్కూరి కృష్ణశర్మ, ఎం.వి.శర్మ, ఎం.అక్షయ్‌శర్మ తదితరుల ఆధ్వర్యంలో రాత్రి కళ్యాణోత్సవం నిర్వహించారు. ఉప్పల్‌లో సుప్రసిద్ద శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయంలో ప్రతి ఏటా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలో భాగంగా ఈనెల 6వ తేది నుంచి 12 వరకు ఉత్సవాలు జరుగుతాయని నిర్వహకులు తెలిపారు. ఆదివారం ఉదయం స్వామి వారికి మహా అభిషేకం, శ్రీరామ కల్యాణోత్సవం నిర్వహించారు. సోమవారం హనుమ వాహన సేవ వైభవంగా జరిగింది. ఈనెల 8న దశవర్ణ పూజ, శేష వాహన సేవ, గరుడ వాహన సేవ, 9న ఎం.లక్ష్మినారాయణదాసు స్మారకార్థం అన్నదానం, 10న విమాన రదోత్సవం, 11న చక్రతీర్థం, వసంతోత్సవం, శృంగార డోలోత్సవం, 12న హనుమంత్ విజయోత్సవం ఉంటుందని ఆలయన పండితులు మొత్తూరి రాఘవదాసు, మోత్కూరి కృష్ణశర్మ, ఎం.వి.శర్మ, ఎం.అక్షయ్‌శర్మ తెలిపారు. ఉప్పల్ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆలయం వద్ద అన్నదానం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్‌రెడ్డి అన్నదానం ప్రారంభించారు.

### సాహెబ్ నగర్‌లో ఘనంగా సీతారాముల కళ్యాణం



సీతారామచంద్రస్వామి కళ్యాణంలో పాల్గొన్న శ్రీ రామ్ బిల్డర్స్ అధినేత గంగం ప్రేమ్ నాథ్ దంపతులు

**వనస్థలిపురం. ఏప్రిల్.7.ప్రభాతవార్త :** బి.యన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ శ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీ సీతారామ చంద్రస్వామి కళ్యాణం కన్నుల పండుగగా, వైభవంగా జరిగింది. ఆలయ ఈ.ఓ. మురళీ కృష్ణ స్వామివారి కి పట్టువస్త్రాలు సమర్పించారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని శ్రీ రామ్ రియల్ ఎస్టేట్ అండ్ బిల్డర్స్ అధినేత గంగం ప్రేమ్ నాథ్ నిర్వహించారు. గత 10 సంవత్సరాలుగా ప్రతి శ్రీరామనవమి పండుగకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రేమ్ నాథ్ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల ఊరేగింపు కార్యక్రమం



గడ్డి అన్నారం శ్రీ భక్త ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రీ సీతా రాముల వారిని ఘనంగా ఊరేగిస్తున్న దృశ్యం

**మలక్ పేట ,ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** గడ్డి అన్నారంలోని శ్రీ భక్త ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా ఆదివారం రాత్రి శ్రీ సీతారాముల ఉత్సవ విగ్రహాలను భక్తిశ్రద్ధలతో, మేళ తాళాల మధ్య వైభవంగా ఊరేగించారు. భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు.కార్యక్రమంలో దేవాలయంకమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శంకుస్థాపన



కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు, ఈటెల రాజేందర్, మల్ రెడ్డి రామ్ రెడ్డి, సుధీర్ రెడ్డి, దయానంద గుప్తా, కార్పొరేటర్లు

**ఎల్.బి.నగర్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** కొత్తపేట డివిజన్ సప్తగిరి కాలనీ శ్రీనివాస్ ఫంక్షన్ హాల్ వద్ద కొత్తపేట, చైతన్యపురి, గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథి హాజరై శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజీగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి రామ్ రెడ్డి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా, కొత్తపేట డివిజన్ కార్పొరేటర్లు నాయికోటి పవన్ కుమార్, రంగా నరసింహ గుప్తా గారు, బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి తో కలిసి కొత్తపేట డివిజన్ లో రూ.8.96 కోట్లు, చైతన్యపురిలో రూ.4.57 కోట్లు, గడ్డిఅన్నారంలో రూ.3.91 కోట్ల పనులకు మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, డిప్యూటీ కమిషనర్ సుజాత, టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర చైర్మన్ మధు యాష్ కి గౌడ్, ఎల్బీనగర్ మున్సి పల్ మాజీ వైస్ చైర్మన్ లింగాల నాగేశ్వరరావు, కొత్తపే ట డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల కిషోర్ గౌడ్ పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీ మహాలక్ష్మి యాగం శోభాయాత్ర



శోభాయాత్రలో పాల్గొన్న స్వామీజీ

**ఎల్.బి.నగర్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** ప్రజలు సుభిక్షం తో ఉండాలని లక్ష్మీ కటాక్షం అందరిపై ఉండాలని అష్టలక్ష్మి దేవాలయంలో శ్రీమహాలక్ష్మీ యాగం నిర్వహిస్తున్నట్లు అష్టలక్ష్మి దేవాలయం ఫౌండర్ చైర్మన్ గౌరిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, చైర్మన్ సోమ సురేష్ గుప్తాలు పేర్కొన్నారు. ఈనెల 6వ తేదీ నుంచి 11వ తేదీ వరకు అష్టలక్ష్మి దేవాలయంలో శ్రీ మహాలక్ష్మి యాగం కార్యక్ర మంలో భాగంగా 3 మహిళలు కళాశాలతో శోభాయాత్ర నిర్వహించారు. శోభయాత్ర అనంతరం పాలకడలి ఏర్పాటు చేసి అభిషేకం చేశారు.యాగం ద్వారా ఉత్తమ ఫలితాలు లభిస్తాయని కార్యక్రమంలో అభిషేకాలు, తులసి అర్చన, జీయర్ స్వాముల ప్రవచనాలు ఉంటాయని దేవాలయం వ్యవస్థాపక చైర్మన్ గౌరిశెట్టి చంద్రశేఖర్ గుప్తా చైర్మన్ సురేష్ కుమార్ గుప్తా తెలిపారు. ముత్యాల తలంబ్రాల కార్యక్రమం యాగంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది అన్నారు. వేలాదిగా తరలివచ్చే భక్తులకు అన్నప్రసాదాన్ని కూడా పంపిణీ చేస్తున్నామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జగన్, కోశాధికారి అయిత అంజయ్యగుప్తా, నాగమల్ల శ్రావణ్ కుమార్, దాచేపల్లి శ్రీనివాస్, బంధం దామోదర్ పాల్గొన్నారు.

### ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి శ్రీధర్‌బాబు



అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

**సైదాబాద్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఐటి మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. లింగోజిగూడ డివిజన్ పరిధిలో రూ.1396.95 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులను మంత్రి శ్రీధర్ బాబు సోమవారం మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, టిపిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధుయాష్కి, స్థానిక కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, రాష్ట్ర రోడ్డు డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డిలతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్‌లో బిజెపి జెండాను ఆవిష్కరించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



జెండాను ఆవిష్కరించి ప్రసంగిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**సరూర్‌నగర్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** హైదరాబాద్ నగర శివార్లలోని బడంగ్‌పేట్‌లో కేంద్ర మాజీ మంత్రి, తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు గంగాపురం కిషన్‌రెడ్డి భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించారు. చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి స్వంత ఖర్చుతో బడంగ్‌పేట్‌లోని చిట్టెంబావి చౌరస్తా పక్కన ప్రత్యేకంగా తయారు చేయించిన ఆధునిక జెండాను ఆదివారం ఆయన ఎగురవేశారు. బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా బడంగ్‌పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు రాళ్ళ గూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీరకర్ణారెడ్డిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కిషన్‌రెడ్డి కొండాతో కలిసి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు రాజ్‌భూపాల్‌గౌడ్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్, రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ళ వీరేందర్‌గౌడ్, నాయకులు కొలన్ శంకర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, జంగయ్య యాదవ్, సామ సంజీవరెడ్డి, గుర్రం మల్లారెడ్డి, నడికుడ యాదగిరి, చెరుకుపల్లి వెంకటరెడ్డి లతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల శ్రేణులు పాల్గొన్నారు.

### ఎస్ఎన్‌డిపి పనులను పరిశీలించిన సబితారెడ్డి



నాలాల నిర్మాణం చేయిస్తున్నందుకు సబితా ఇంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్న మైనారిటీలు

**సరూర్‌నగర్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలోని జల్‌పల్లి మున్సిపాలిటీలో చేపట్టిన ఎస్ఎన్‌డిపి నాలా పనులను సోమవారం మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే పరిశీలించారు. మున్సిపాలిటీలోని నబీల్ కాలనీలో పర్యటించిన ఆమె నాలా పనులను పరిశీలించి స్థానికులతో మాట్లాడారు. డ్రైనేజీ, వరద ముంపు సమస్యల పరిష్కారానికే నాలా పనులు చేపట్టడం జరిగిందని ఆమె వెల్లడించారు. ఈ పనులను పూర్తి చేయించడానికి చర్యలు తీసుకుంటామని సబితారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఖైసర్ బామ్, అఫ్జల్, పలువురు మైనారిటీ నేతలు, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

## కాలనీలకు రోజు విడిచి రోజు మంచి నీరు సరఫరా చేయాలని వినతి



వినతి పత్రం అందజేస్తున్న మాజీ కార్పొరేటర్ పెండ్యాల నర్సింహ

**సరూర్‌నగర్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 26, 6 డివిజన్లకు సంబంధించిన ప్రాంతాల్లో రోజు విడిచి రోజు తాగు నీటిని సరఫరా చేయాలని మాజీ కార్పొరేటర్లు పెండ్యాల నర్సింహ, మమత ప్రవీణ్‌లు జలమండలి జనరల్ మేనేజర్‌ను కోరారు. ఈ మేరకు సోమవారం వారు సాహెబ్‌నగర్‌లోని వాటర్‌వర్క్స్ కార్యాలయంలో ఒక వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేషన్‌లోని దాదాపు అన్ని కాలనీల్లో రోజు విడిచి రోజు తాగు నీరు సరఫరా అవుతుంటే తమ డివిజన్లలోని కాలనీల్లో మాత్రం మూడు, నాలుగు రోజలకు నీటి సరఫరా జరుగుతున్నదనీ దీని వల్ల ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ మేరకు ఇతర కాలనీల మాదిరిగానే తమ డివిజన్లలో కూడా రోజు విడిచి రోజు నీటిని సరఫరా చేయించాలని వారు జిఎంను కోరారు.

### ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం కృషి



ఎస్ బి హెచ్ కాలనీలో బీజేపీ జెండాను ఎగురవేస్తున్న లీగల్ సెల్ కన్వీనర్ ఆవుల ప్రవీణ్ యాదవ్ తదితరులు

**మలక్ పేట, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందని భాగ్యనగర్ జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ ఆవుల ప్రవీణ్ యాదవ్ పేర్కొన్నారు. బిజెపి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ముసారాంబాగ్ డివిజన్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన విచ్చేసి బీజేపీ జెండాను ఎగురవేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి వారిని చైతన్య పరచడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రధాన మోడీ పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశ పెడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.